# బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి

- దేశానికే రోల్ మోడల్ తెలంగాణ
- సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు
- ప్రాజెక్టులతో పెరిగిన వరిసాగు
- ప్రజా సంక్షేమానికి నిర్విరామ కృషి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి
- చిట్యాల, గణపురం, రేగొండ మండలాల్లో పలు పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
- చిట్యాల సివిల్ దవాఖానలో బేబీకేర్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



గణపురం : మండలకేంద్రంలో కాంప్లెక్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

చిట్యాల/ గణపురం/ రేగొండ, అక్టోబర్ 7 : తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో అందెలమెక్కించింది సీఎం కేసీఆరే అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. శనివారం ఆయన చిట్యాల, గణపురం, రేగొండ మండలాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పలు పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. మొదట గణపురం మండలంలోని చెల్పూర్‌లో రూ.30 లక్షలతో గ్రామ పంచాయతీ మొదటి అంతస్తు నిర్మాణ పనులు, రూ.45 లక్షలతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్, రూ. 30లక్షలతో పార్కు పనులు, రవి నగర్‌లో రూ.15లక్షలతో నూతన అంగన్‌వాడీ భవనం నిర్మాణం, రూ.20లక్షలతో నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణ పనులు, అప్పయ్యపల్లిలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే అప్పయ్యపల్లిలో రూ.20లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనం, మండల కేంద్రంలో రూ.35లక్షలతో నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ పనులను ప్రారంభించారు. రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం, రూ.9.90 లక్షలతో వడ్డెర కమ్యూనిటీ హాల్, కర్కపల్లిలో రూ.20లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేశారు. అలాగే కాంగ్రెస్ చెల్పూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు జెట్టి కనకరాజును ఎమ్మెల్యే గండ్ర గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.

సాయంత్రం చిట్యాల మండలంలోని లక్ష్మీపూర్‌తండాలో రూ.1.80 కోట్లతో బీటీ రోడ్డు, కొత్తపేటలో రూ.10లక్షలతో సీసీ రోడ్లు, చల్లగరిగెలో రూ.20లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, రూ.15లక్షలతో డ్రైనేజీ, తిరుమలాపూర్‌లో రూ.45లక్షలతో అంతర్గత సీసీ రోడ్లు, గుంటూర్‌పల్లిలో 1.80 కోట్లతో బీటీ రోడ్డు, చిట్యాలలో రూ.10లక్షలతో సీసీ, కైలాపూర్‌లో రూ.20 లక్షలతో నిర్మించిన జీపీ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రేగొండ మండలం పొనగల్లులో రూ.40లక్షలతో సీసీ రోడ్డు, 60 మందికి డబుల్ బెడ్‌రూంల పత్రాలు అందజేశారు.

ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివద్ధిలో తెలంగాణ దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు. రాష్ట్రం ఏర్పాటైన తర్వాత గ్రామాల రూపు రేఖలు మారాయన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో పట్టణాలకు ధీటుగా పల్లెల్లో అభివృద్ధి పనులు చేపట్టడంతో పాటు, సబ్బండ వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా రోడ్లు, వంతెనల నిర్మాణం, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు, ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు అందిస్తున్నామని చెప్పారు. దీనికి తోడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేసి ఆర్థిక ప్రయోజనం కల్పించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణంతో వరి సాగు విస్తీర్ణం పెరిగి దిగుబడి గణనీయంగా వస్తున్నా, రైతులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా పంటను కొనుగోలు చేసినట్లు చెప్పారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నియోజకవర్గం ప్రగతి పథంలో ముందుకు సాగిందన్నారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న క్రమంలో ప్రతి పక్షాల కల్లబొల్లి మాటలు చెప్పి ఓట్లు దండుకోవాలని ప్రయత్నిస్తున్నారని అలాంటి వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. అభివృద్ధికే పట్టం కట్టాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు.

### చిల్డ్రన్ కేర్ ఇంక్యుబేటర్‌ను ప్రారంభం

మండలకేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలోని బేబీ కేర్ సెంటర్‌ను ఎమ్మెల్యే గండ్ర ప్రారంభించారు. అనంతరం దవాఖాన సూపరింటెండెంట్ జీడీ తిరుపతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన దవాఖాన డెవలప్‌మెంట్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం ఖరీదైన కార్పొరేట్‌కు దీటుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నదన్నారు. అంతే కాకుండా అప్పుడే పుట్టిన బిడ్డల సంరక్షణకు ఆధునిక వైద్యసేవలు అందిస్తున్నదన్నారు. కార్యక్రమాల్లో చిట్యాల ఎంపీపీ దావు వినోదా వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, రైతు బంధు సమితి మండల కో ఆర్డినేటర్ రవీందర్‌రావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఆరెపల్లి మల్లయ్య, సర్పంచులు జవహర్‌లాల్ నాయక్, గజ్జి రవి, కర్రె మంజూలా అశోక్‌రెడ్డి, హజ్రాభేగం, పువ్వాటి రాణి వెంకటేశ్వర్లు, పూర్ణచందర్, చింతల శ్వేతా సుమన్, నాయకులు ఏరుకొండ రాజేందర్, మెరుగు సంపత్, గణపురం ఎంపీపీ కావటి రజితా రవీందర్, ఎంపీడీవో అరుంధతి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు, పీఏసీఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పొట్ల నగేశ్, సర్పంచులు నడిపెల్లి మధుసూదన్‌రావు, నారగాని దేవేందర్‌గౌడ్, తోట మానసా శ్రీనివాస్, తాళ్లపెల్లి మంజులా భాస్కర్‌రావు, ఐలెని శశిరేఖా రాంచంద్రారెడ్డి, ఎంపీటీసీలు చెన్నూరి రమాదేవి మధుకర్, సుదర్మ మలహల్‌రావు, ఉప సర్పంచులు రజియా, సదయ్య, అశోక్, రవీందర్, మాజీ సర్పంచ్ కొత్త వెంకన్న, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఐతు రమేశ్, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి మోతె కరుణాకర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, రవీందర్, భద్రయ్య, తిరుపతి, దేవేందర్, సాంబయ్య, రాజు, శంకరయ్య, మణిదీప్, యాదగిరి, రేగొండ ఎంపీపీ పొన్నం లక్ష్మి, సర్పంచ్ గంపల సుమలత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, నాయకులు గంపల లింగయ్య, భాస్కర్, రాజేశ్వర్‌రావు, ప్రతాప్‌రెడ్డి, భిక్షపతి, పాపిరెడ్డి, చెలకల పాణి, నాయకులు పాల్గొన్నారు.

## రేపు భూపాలపల్లికి మంత్రి కేటీఆర్

- కలెక్టరేట్, పోలీస్ కార్యాలయం ప్రారంభోత్సవం
- దళితబంధు, గృహలక్ష్మి, డబుల్ బెడ్‌రూం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేత
- సుభాష్‌కాలనీ మినీ స్టేడియంలో సభ
- ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలి
- ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 7 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలో రేపు(సోమవారం) రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు పర్యటించనున్నట్లు ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తెలిపారు. శనివారం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమీకృత కలెక్టర్ భవన సముదాయం, జిల్లా పోలీస్ కార్యాలయాన్ని మంత్రి కేటీఆర్ ప్రారంస్తారని చెప్పారు. అలాగే భూపాలపల్లిలో నిర్మించిన 460 డబుల్ బెడ్ రూం ఇండ్లను ప్రారంభించి లబ్ధిదారులకు పంపిణీ చేస్తారని తెలిపారు. 1,100 మంది దళితులకు దళితబంధు మంజూరి పత్రాలు, 4,500 గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయనున్నట్లు చెప్పారు. నియోజకవర్గంలో 3వేల మందికి గృహలక్ష్మి పథకం వర్తింప చేయగా మరో 1500 మందికి వర్తింపచేయాలని సీఎం కేసీఆర్‌కు విన్నవించగా మంజూరు చేశారని తెలిపారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను వర్తింప చేస్తున్నట్లు చెప్పారు. అన్ని నియోజకవర్గాలకు ధీటుగా భూపాలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఇంత చేసిన ప్రభుత్వానికి ఎన్నికల సమయంలో రుణం తీసుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. సుభాష్‌కాలనీ సమీపంలోని మైదానంలో ఏర్పాటు చేసిన మంత్రి కేటీఆర్ బహిరంగ సభకు ప్రజలు, పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణీ సిద్ధు, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్ పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, పక్కన మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరాణి

# తుది శ్వాస వరకు ప్రజాక్షేత్రంలోనే..

- ములుగు జిల్లాకు అదనంగా రెండు వేల 'గృహలక్ష్మి'
- అభివృద్ధికి బాటలు వేసింది సీఎం కేసీఆరే..
- జడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎస్ ములుగు అభ్యర్థి నాగజ్యోతి
- బీఆర్ఎస్‌లో చేరిన 400 మంది వివిధ పార్టీల నాయకులు
- హాజరైన ఎన్నికల ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్

మంగపేట అక్టోబర్ 7: తుది శ్వాస వరకు తాను ప్రజా క్షేత్రంలోనే ఉంటానని జడ్పీ చైర్‌పర్సన్, ములుగు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మండలంలోని మల్లూరులో పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటుచేసిన బహిరంగ సభకు పార్టీ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌రావు, ఎన్నికల ఇన్‌చార్జి మెట్టు శ్రీనివాస్‌తో కలిసి నాగజ్యోతి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుటుంబం ప్రజా సేవకు అంకితమైందని, తన తండ్రి నుంచి సంక్రమించిన ఓ గొప్ప బాధ్యతగా భావిస్తానన్నారు. తనకు ప్రోత్సాహాన్నిస్తూ రాజకీయంగా ఎదగడానికి సహకరించిన స్వగ్రామం కాల్వపల్లికి రుణపడి ఉంటానన్నారు. రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు వేసింది సీఎం కేసీఆరే అన్నారు. 70 ఏళ్లలో జరుగని అభివృద్ధి కేవలం 10 ఏళ్లలో జరిగిందన్నారు. పేదలు పక్కా ఇండ్లు ర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకంలో నియోజకవర్గానికి 3వేల ఇండ్లు ఇస్తుంటే ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావుకు విజ్ఞప్తి చేయగా మరో 2 వేల ఇండ్లను సీఎం కేసీఆర్ ప్రకటించడం హర్షనీయమన్నారు. తనను అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని నాగజ్యోతి హామీ ఇచ్చారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన 400 మంది బీఆర్ఎస్‌లో చేరారు. సభకు ముందు నేతలు హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. కమలాపురం, మంగపేట గ్రామాల్లోని మృతుల కుటుంబాలను పరామర్శించారు. బిల్ట్ కార్మికులు సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. సమావేశంలో రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లా బుచ్చయ్య, జడ్పీ కో ఆప్షన్ మెంబర్ వలియాబీ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, మల్లూరు ఆలయ చైర్మన్ నూతిలకంటి ముకుందం, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు శేషగిరిరావు, జిల్లా నాయకులు వత్సవాయి శ్రీధరవర్మ, బాడిశ నాగరమేశ్, నర్రా శ్రీధర్, మాజీ జడ్పీటీసీ వైకుంఠం, పొదెం కృష్ణప్రసాద్, చిట్టిమల్ల సమ్మయ్య, కుర్బాన్‌అలీ, పూజారి శ్రీను, వై నర్సింహరావు, రాజేందర్, శ్యాంబాబు, ఏడుకొండలు, సోయం ఈశ్వర్, మండల సోషల్ మీడియా ఇన్‌చార్జి గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.



పార్టీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, చిత్రంలో ఎన్నికల ఇన్‌చార్జి శ్రీనివాస్, పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు

# ప్రజల కోసం పనిచేసే పేదబిడ్డ నాగజ్యోతి

### రెడ్‌కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి

ములుగురూరల్, అక్టోబర్ 7: ఉద్యమకారుడి కడుపున పుట్టిన బిడ్డ నేడు ములుగు అభివృద్ధిని ఉద్యమంలా చేపట్టేందుకు ముందుకు వచ్చిందని, ప్రజలంతా బడే నాగజ్యోతిని ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని రెడ్‌కో చైర్మన్ ఏరువ సతీశ్‌రెడ్డి కోరారు. శనివారం ములుగు మండలం జంగాలపల్లిలో సర్పంచ్ మస్రగాని అనితారాణి అధ్యక్షతన యువతకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్ల పంపిణీ చేపట్టగా జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతితో కలిసి ఆయన యువతకు అందజేశారు. అనంతరం కాంగ్రెస్‌కు చెందిన వార్డు సభ్యులు సుశీల, మొగిలి బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ నాయకుడు కలవర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జంగాలపల్లి జీపీ పరిధి రాంనగర్‌కు చెందిన కాంగ్రెస్, బీజేపీ యువ కార్యకర్తలు 30మంది బీఆర్ఎస్‌లో చేరారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సతీశ్‌రెడ్డి మాట్లాడుతూ 2014కు ముందు, ప్రస్తుతం తెలంగాణ ఎలా ఉందో యువత ఆలోచించాలని అన్నారు. ఏ ప్రభుత్వం ఎలా పని చేస్తుందో, ఏ నాయకుడు ప్రజల కోసం పనిచేస్తున్నాడో ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజల కోసం పోరాడి అమరులైన తల్లిదండ్రుల ఆశయాలను పుణికిపుచ్చుకొని బడే నాగజ్యోతి సైతం ప్రజా సేవకే అంకితమయ్యారని, నాలుగేండ్లలోనే ఎమ్మెల్యే అభ్యర్థి స్థాయికి ఎదిగినట్లు చెప్పారు. యువ నాయకురాలిగా ఉన్న నాగజ్యోతికి యువత అండగా ఉండాలని కోరారు. నాలుగేళ్ల రాజకీయ జీవితంలో ఎవరి నుంచి పైసా తీసుకోకుండా ఇప్పటికీ పూరి గుడిసెలోనే ఉంటున్న మచ్చలేని నాయకురాలు నాగజ్యోతి అని కొనియాడారు. నియోజకవర్గంలోని పేద ప్రజలందరికీ ఇండ్లు కట్టించే వరకు తాను ఇల్లు కట్టుకోనని ఇప్పటికే హామీ ఇచ్చారని గుర్తు చేశారు.



యువతకు స్పోర్ట్స్ కిట్లను అందజేస్తున్న రెడ్‌కో చైర్మన్ సతీశ్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ నాగజ్యోతి

### యువత క్రీడల్లో రాణించాలి

*- జడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి*

ప్రభుత్వం అందజేసే స్పోర్ట్స్ కిట్లను యువత సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఎదగాలని జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుంచి బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు ఉంటున్నాయన్నారు. అంతకు ముందు నాగజ్యోతి గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీపీవో వెంకయ్య, ఎస్సై వెంకటేశ్వర్లు, కార్యదర్శి కిశోర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాదం ప్రవీణ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు పోరిక విజయరాంనాయక్, గ్రామ అధ్యక్షుడు, ఉప సర్పంచ్ గుండ కళ, వార్డు సభ్యులు మేకల సుశీల, బురం విజయ పాల్గొన్నారు.